# షాద్‌నగర్ ఎమ్మెల్యే ఫేస్‌బుక్ అకౌంట్స్ హ్యాక్...!

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటన**

**షాద్‌నగర్, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు టీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అనేక అంశాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన ఫేజ్‌బుక్ అకౌంట్‌తో ప్రజలకు సమాచారం అందజేస్తుంటారు. అయితే ఫేస్ బుక్ అకౌంట్ హ్యాక్ అయినట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కార్యదర్శి మీడియాకు తెలిపారు. సదరు అకౌంట్ ద్వార మెసేజ్‌లు వస్తే స్పందించవద్దని, ఈ విషయాన్ని ప్రజలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు గమనించాలని ఈ సందర్భంగా వారు ప్రకటనలో పేర్కొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# మండపాలకు విద్యుత్ కనెక్షన్‌కు డిడి చెల్లించాలి: ఏడిఈ

**ఘట్‌కేసర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న మండపాలకు విద్యుత్ సరఫరా కోసం నిర్వహకులు డిడి చెల్లించి రశీదు పొందాలని ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈ కెపి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 250 వాట్స్ వరకు విద్యుత్ వినియోగించేవారు రూ.500లు, 250-500 వాట్స్ వాడేవారు రూ.1,000లు, వెయ్యివాట్స్ కన్నా ఎక్కువ కరెంట్ వినియోగించే కనెక్షన్‌కు రూ.1,500లు టిఎస్ఎస్‌పిడిసిఎల్ పేరు మీద డిడి చెల్లించి ఘట్‌కేసర్ ఉపకేంద్రంలోని తమ కార్యాలయంలో డిడి అందజేస్తే కనెక్షనుకు మండపం పేరు మీద రశీదు అందజేస్తామని, అనుమతి పొందకుండా అక్రమంగా కరెంట్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గణేశ్ మండపాల నిర్వహకులు విద్యుత్ శాఖల సిబ్బందికి సహకరించి నిబంధనలను పాటించి ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు.

# కొత్త కలెక్టరేట్‌లోకి వివిధ శాఖల కార్యాలయాల మార్పు

**-దాదాపు 75శాతం వరకు జిల్లా కార్యాలయాలు కొత్త కలెక్టరేట్‌లోకి వచ్చిన వైనం**

**-ఇక ప్రజల రాక కోసం ఆర్టీసి బస్సుల ఏర్పాటు అవసరం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో నిర్మించిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్‌లోకి వివిధ శాఖలకు చెందిన జిల్లా కార్యాలయాలు దాదాపు 75శాతం వరకు ఇప్పటి వరకు వచ్చినట్లు (మార్పులు) స్పష్టం అవుతుంది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంను ఈ నెల 17వ తేదీన సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల రెండు,మూడు రోజుల నుంచి వివిధ శాఖల జిల్లా కార్యాలయాలు కీసరలోని కలెక్టరేట్ నుంచి అన్ని కూడ అంతాయిపల్లిలోని (శామీర్‌పేట) కొత్త కలెక్టరేట్ భవనంలోకి సంబంధిత జిల్లా అధికారులు తీసుక రావటం జరుగుతుంది. నూతన జిల్లా కలెక్టరేట్ భవనంలో వివిధ శాఖల జిల్లా కార్యాలయాలకు గదులు, హాల్స్ కేటాయించటంతో సంబంధిత కార్యాలయాలు విచ్చేయటం జరుగుతుంది. కొన్ని శాఖల అధికారులు గదుల కేటాయింపు చేశారు..కాన్ని సౌకర్యాలు కొరవడినట్లు కొందరు అసంతృప్తిలో ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఇటీవలనే వినాయక ఉత్సవాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ హరీశ్ సంబంధిత అధికారులతో, ఉత్సవ కమిటీల సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి కూడ తెలిసిందే. ఇక ఈ సోమవారం నుంచి కొత్త కలెక్టరేట్ భవనంలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి స్పష్టం చేయటం జరిగింది. ఇక సోమవారం



.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయం దృశ్యం

నుంచి పూర్తి స్థాయిలో జిల్లా పరిపాలన, వివిధ శాఖల కార్యాకలాపాలు కూడ ఆరంభం కానున్నాయి. కీసరలో కొనసాగిన పాత కలెక్టరేట్ భవనం నుంచి వివిధ శాఖల జిల్లా కార్యాలయాలు అన్ని కూడ పూర్తి స్థాయిలో సోమవారం వరకు రావచ్చని భావిస్తున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న సంగతి తెలిసిందే. ఆయా నియోజకవర్గాల నుంచి ప్రజలు రెవెన్యూ, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు ఉంటే, వివిధ శాఖలలో పనులు ఉంటే ఇక శామీర్‌పేటలోని అంతాయిపల్లిలో ఉన్న మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌కు ప్రజలు చేరుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ హరీశ్ జిల్లా సంబంధిత శాఖల అధికారులందరికి వెంటనే జిల్లా నూతన కలెక్టరేట్‌లోకి కార్యాలయాలను తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో జిల్లా అధికారులు అంతా కార్యాలయాలను మార్చటం తరలింపులో, సౌకర్యాలు,వసతులు సమకూర్చుకోవటంతో అధికారులు అంతా బిజీబిజీగా ఉన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో కొత్త కలెక్టరేట్ ఉన్నందున కొత్త కలెక్టరేట్‌కు ప్రజలు చేరుకోవటానికి కూడ రావాణా సౌకర్యం కూడ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని చెప్పవచ్చు. అయితే అంతాయిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల మధ్య రోడ్డు మార్గం నూతన జిల్లా కలెక్టరేట్ భవనం ఉంది. కొత్త కలెక్టరేట్‌కు జిల్లా ప్రజలు చేరుకోవటానికి ఆర్టీసి బస్సుల సౌకర్యం కూడ అధికారుల, సిబ్బంది, ఉద్యోగుల, ప్రజల కోసం ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పవచ్చు. అయితే జిల్లా ప్రజలు శామీర్‌పేట ఓఆర్ఆర్ నుంచి కొత్త కలెక్టరేట్‌కు తూంకుంట దొంగలమైసమ్మ చౌరస్తా నుంచి, లేదా ఉప్పరిపల్లి నుంచి, లేదా అంతాయిపల్లి గ్రామాల వైపున నుంచి ప్రజలు చేరుకోవచ్చు. శామీర్‌పేట మండలానికి మేడ్చల్ జిల్లా కొత్త కలెక్టరేట్ రావటం, ప్రారంభం కావటంతో శామీర్‌పేట రాజీవ్‌రహదారి, ఓఆర్ఆర్ సర్కిల్స్ చౌరస్తాల వద్ద నుంచి ప్రజల రాకపోకలు జరుగనున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలతో ఆయా రూట్‌లలో కొంత వరకు రద్దీ పెరిగే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో జేపి నడ్డాకు ఘనస్వాగతం



**శంషాబాద్ ఆగస్టు27,ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నడ్డాకు బిజెపి నాయకులు శనివారం ఘన స్వాగతం పలికారు.బిజెపి తెలంగాణ చీఫ్ బండి సంజయ్ కుమార్ చేపట్టిన మూడవ విడత ప్రజాసంగ్రమ యాత్ర ముగింపు సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనడానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ తరుణ్ చుగ్‌తో కలిసి ఢిల్లీ నుండి ఆయన నేరుగా శంషాబాద్ విచ్చేశారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ,రాజసభ్య సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు,పార్టీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్, విటి విజయ్ కుమార్ తదితరులు ఘన స్వాగతం పలికారు.నరేంద్ర మోడీ జిందాబాద్ బిజెపి జిదాంబాద్ జెపి నడ్డా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి,బిజెపి నాయకులు నాన్నవాళ్ల కుమారి యాదవ్,బుక్క ప్రవిణ్,నందకిషోర్,బైతి శ్రీధర్ యాదవ్,గందు రాజు,చంద్రయ్య,చేవెళ్ల మహేందర్,మునగాల రాజిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఇక కొత్త కలెక్టరేట్‌లోనే ప్రజావాణి కార్యక్రమం

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మా రెడ్డి**



అంతాయిపల్లి సమీపంలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయం దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, ప్రభాతవార్త**
ఈ నెల 29వ తేదీ సోమవారం నుంచే కొత్త కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలో నిర్మించిన నూతన జిల్లా కలెక్టరేట్ (జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయం)ను ఇటీవలనే సిఎం కెసిఆర్ విచ్చేసి కొత్త కలెక్టరేట్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇక ఈ సోమవారం 29న ఈ కలెక్టరేట్‌లోనే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి సోమవారం ఈ జిల్లా కలెక్టరేట్‌లోనే ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని నూతన జిల్లా కలెక్టరేట్ భవనంలో జరిగే ప్రజావాణికి ప్రజలు రావాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి స్పష్టం చేశారు.

# అధికారపార్టీకి గుడ్‌బై.. బిజెపిలో కొనసాగుతున్న చేరికలు

**-ఎంపిపి రాకతో బలపడుతున్న బిజెపి**



ఘట్‌కేసర్ మండలం ఫకీర్‌టెక్యాలో బిజెపిలో చేరుతున్న వార్డుసభ్యురాలు కాంతమ్మ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 27, ప్రభాతవార్త:**
అవినీతి, రాచరిక పాలనకు విసుగుచెందిన ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో శనివారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఘణాపూర్ వార్డుసభ్యురాలు గుగులోత్ కాంతమ్మ, మాజీ వార్డుసభ్యులు కిషన్‌నాయక్, నాయకులు సుమన్, రాజ్‌కుమార్, వంశీ, రాకేశ్, వినాయక్, శ్రీను, రమేశ్, నవీన్, పవన్, క్రాంతికుమార్, లఖన్, నరేశ్‌నాయక్‌లు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు బిజెపి పతాకాన్ని ఆయన ఎగురవేశారు. ఘణాపూర్ నుంచి వార్డుసభ్యురాలు బిజెపిలో చేరడం పార్టీ బలోపేతానికి శుభపరిణామమని మండలంలో ఇంకా చాలా మంది చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, ఎదులాబాద్ వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవ రాజుగౌడ్, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కిరణ్‌కుమార్, మహేశ్, అరుణ్, శివనాయక్, కరణ్‌నాయక్, ప్రణయ్, వెంకటేశ్, నరేశ్, మనోజ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

# అక్రమంగా మాంసం తరలిస్తున్న డిసిఎంను పట్టుకున్న పోలీసులు

**కోడంగల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
అక్రమంగా మాంసం తరలిస్తున్న డిసిఎంను పోలీసులు పట్టుకున్నారు. శనివారం కోడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి గేట్ సమీపంలో ఎస్ఐ రవి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా యాదగిరి నుండి హైదరాబాద్ వైపు ఎంహెచ్ 09 సియు 8216 డిసిఎం వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మాంసం తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా మాంసం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్‌కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. పశువైద్యుడికి సమాచారం అందించి అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పశువైద్యుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రవి వివరించారు.

# వినాయక్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**వికారాబాద్, ఆగష్టు 27, ప్రభాతవార్త :**
వినాయక మండపాల్లో, ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కోట్టిరెడ్డి వినాయక మండపాల నిర్వహకులకు పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. మండపాల నిర్వాహకులు విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీస్‌పోర్టల్.టీఎస్‌పోలీస్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు వినాయక నిమజ్జనం తేదీని, నిమజ్జనం చేసే ప్రదేశాన్ని, వినాయక ఊరేగింపు ఏ మార్గం గుండా వెళ్తుందో తదితర వివరాలను ముందస్తుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు. నిమజ్జన స్థలి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మండపాల నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కుల, మతాలకు అతీతంగా పండుగ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసు వారికి సహకరించాలని కోరారు. సామాజిక మాద్యమాల్లో రెచ్చగొట్టే పుకార్లను నమ్మవద్దని, ఏవైన సం ఘటన జరిగితే డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# న్యాయం చేయకపోతే సిఎం ఫాంహౌస్ ముందు నిరసన

**షాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
న్యాయం చేయకపోతే త్వరలోనే సీఎం ఫాంహౌస్ ముందు నిరసన తెలుపుతామని చందన్‌వెల్లి నిర్వాసితులు తెలిపారు. భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన శనివారం 28వ రోజుకు చేరింది. ఈసందర్భంగా చందన్‌వెల్లి భూనిర్వాసితులు మాట్లాడుతూ.... గత 28 రోజులుగా తమకు న్యాయం చేయాలని నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని తాము రాష్ట్ర ముఖ్యమంత్రి ఫాంహౌస్ ముందే నిరసన తెలుపుతామన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తాతల కాలం నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అరుహ్లైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందేవరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు అంతయ్య, అంజయ్య, బాలయ్య, దయాకర్, రవి,యాద య్య, ప్రవీణ్, రజనీకాంత్, ఎల్లేష్, శోభా, బాలమ్మ, పద్మమ్మ, కమలమ్మ, గిరిబాబు, నర్సింలు, భాగ్యమ్మ, హన్మంత్, చంద్రు, జరీన, సలీం ఉన్నారు.



హైతాబాద్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

# నేడే కానిస్టేబుల్ పరీక్ష

**పెద్దేముల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
పోలీస్ కానిస్టెబుల్ రిక్రూట్‌మెంట్ ప్రాథమిక పరిక్షకు విద్యార్థులు నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతించబడదని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్రాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్బంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పరిక్ష నిర్వహింపబడుతుందని,అభ్యర్థులు ఒక గంట ముందే పరిక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. జూనియర్ కళాశాలలో (192), జిల్లా పరిషత్ పాఠశాల బాలుర(192), జిల్లా పరిషత్ పాఠశాల బాలికల(192),మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో (144) మంది పరిక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరిక్షను ప్రశాంత వాతవరణంలో రాయాలని, గోరింటాకు పెట్టుకుంటే బయోమెట్రిక్ అటెండెన్స్ రాదని అన్నారు. అభ్యర్థులు పరిక్ష హల్ టికెట్, బాల్‌పెన్ మాత్రమే తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. హల్ టికెట్‌పై పాస్‌పార్ట్ సైజ్ పోటో అతికించుకొని రావాలని, లేనిచో హల్‌లోనికి అనుమతించబడదని అన్నారు. పరిక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

# ఎమ్మెల్సీ కవితను కలసి సంఘీభావం తెలిపిన మంత్రి సబితాఇంద్రారెడ్డి



ఎమ్మెల్సీ కవితకు సంఘీభావం తెలుపుతున్న మంత్రి, ఎమ్మెల్యేలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ నాయకుల దాడి పట్ల విచారం వ్యక్తం చేస్తూ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి ఎమ్మెల్సీ కవితను విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పరామర్శించారు. ప్రజాస్వామ్యంలో దాడులు సమంజసం కాదని, ఒక మహిళా నేత ఇంటిపై ఈ విధమైన చర్యకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు.మంత్రి సబితాఇంద్రారెడ్డితో పాటు ప్రభుత్వ విప్ గాంధీ, జిల్లా పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, రోహిత్‌రెడ్డి, అంజయ్యయాదవ్ ఉన్నారు.

# తాండూరులో వ్యాపారుల స్వచ్ఛంద బంద్

**- రాజాసింగ్‌కు మద్దతుగా మూతపడ్డ దుకాణాలు**

**- నిర్మానుష్యంగా మారిని ప్రధాన వీధులు**

**తాండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
తాండూరులో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మద్దతుగా శనివారం వ్యాపారులు దుకాణాలను మూసివేశారు. దీంతో పట్టణంలోని ప్రధాన వాధులు నిర్మానుష్యంగా మారాయి. గాంధీచౌక్, నెహ్రూగంజ్, భద్రేశ్వర్‌చౌక్, శాంత్‌మహాల్ చౌరస్తా, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాలలో కిరాణా, వస్త్ర దుకాణాలు, హోటళ్లు, బేకరీలు తదితర వ్యాపారులు స్వచ్ఛందంగా ఆయా దుకాణాలు మూసి ఉంచడంతో తాండూరు పట్టణంలో బోసిపోయింది. హిందూ ధర్మ రక్షణలో కోసం పోరాడుతున్న రాజాసింగ్‌కు మద్దతుగా దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసినట్లు వ్యాపార సంఘాల నేతలు ప్రకటించారు. మరోవైపు పట్టణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తగా తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ పర్యవేక్షణలో పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.



పట్టణంలో బోసిపోయిన వీధులు.



తాండూరులో స్వచ్ఛందంగా మూసి ఉంచిన దుకాణాలు

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- మండపాల సమాచారం నిర్వహకులు ఇవ్వాలి: ఏసీపీ**

**ఘట్‌కేసర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
వినాయక విగ్రహ ప్రతిష్ట నుంచి నిమజ్జనం పూర్తయ్యేవరకు ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజ్‌గిరి ఏసీపీ పి.నరేశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్‌ఫంక్షన్‌హాలులో శనివారం సాయంత్రం గణేశ్ ఉత్సవ సమన్వయ సమావేశం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వహకులతో జరిగిన సమావేశంలో ఏసీపీ గణేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్దలతో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో రూపొందించిన పోలీస్‌పోర్టల్. టిఎస్ పోలీస్.జిఓవి.ఇన్ అనే లింక్‌ద్వారా నిర్వహకులు తెలియజేయాలన్నారు. మండపాల వద్ద రాత్రిపూట వాలీంటర్లుఉండి ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాలలో భక్తి పాటలు వేయాలని సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తి, ఆధ్యాత్మికవాతావరణ ఉండాలని రాత్రిపూట పాటలు వేసి శబ్దకాలుష్యంతో ప్రజలకు ఇబ్బంది కల్గజేయకూడదన్నారు. ఎదులాబాద్‌లో అధికారులు ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశంలోనే క్రేన్ల సహాయంతో విగ్రహాలను నీటిలో వేయాలని ఆయన సూచించారు. విద్యుత్‌శాఖ నుంచి మండపాలకు కరెంట్ కనెక్షన్ కోసం నిర్ణిత ఫీజు డిడి రూపంలో చెల్లించి రశీదు పొందాలని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువులో నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై మాట్లాడారు. చెరువు వద్ద ఘట్‌కేసర్ మున్సిపల్ ఆధ్వర్యంలో క్రేన్లే ఏర్పాటు చేయాలని, పోచారం మున్సిపల్ ఆధ్వర్యంలో బారికేడ్లు, ఎదులాబాద్ గ్రామపంచాయతీ ద్వారా పారిశుద్య నిర్వహణ, టిఎస్ఎస్‌పిడిసిఎల్ ద్వారా విద్యుత్ లైట్ల ఏర్పాటు, ఘట్‌కేసర్ పీఎస్ ద్వారా బందోబస్తు, సీసీ కెమెరాల ఏర్పాటు, వైద్య, ఆరోగ్యశాఖ నుంచి వైద్య శిభిరం నిర్వహించాలని నిర్ణయించారు. నిమజ్జనం సందర్భంగా అంబులెన్సు సౌకర్యం కల్పించాలని నిర్వహకులు కోరారు.

ఈసమావేశంలో ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్ రెడ్డి, కమీ షనర్ సురేశ్, అదనపు ఇన్‌స్పెక్టర్ జంగయ్య, ఎంపిడిఓ వై. అరుణ, నయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఎం.అంజిరెడ్డి, కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి, మండల ఏఇపి. వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, గ్రామకార్యదర్శి ఉష, ఎస్ఐలు ధనంజయ, విజయకృష్ణమూర్తి, నాగార్జున్‌రెడ్డి, సుధాకర్, శివకృష్ణ, గ్యానెందర్‌రెడ్డి, సిబ్బంది, నిర్వహకులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో జరిగిన గణేశ్ ఉత్సవ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఏసీపీ పి.నరేశ్‌రెడ్డి

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

**కంటోన్మెంట్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** అన్నిదానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని, అందు వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు పేదలకు అన్న దానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్క రించుకొని శనివారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో దాదాలు హరిష్, దినేశ్, ఆలయ కమిటీ ప్రతినిధులు అజిత్, దుర్గయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు


అన్నదానం చేస్తున్న సిఐ శ్రీనివాస్‌రావ్, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు

**చిన్నతోకట్టలో :** 6వ వార్డు చిన్నతోకట్టలోని కట్ట మైసమ్మ దేవాలయంలో అమావాస్యను పురస్క రించుకొని కట్టమైసమ్మ దేవాలయం నిర్వాహకులు జాజుల విఠల్ రావ్, విజయ లక్ష్మి, జాజుల సా యి, జాజుల క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న దానాన్ని జంపనప్రతాప్ ప్రారంభించారు.

**2వ వార్డు అన్నా నగర్‌లో :** 2వ వార్డు అన్నా నగర్ లోని ఉషా గోడౌన్ ఎసమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బేగంపేట ఇన్‌స్పె క్టర్ శ్రీనివాస్ రావ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ నాయకులు కుమార్ ముదిరాజ్, నర్సింహ్మా, నాగరాజు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# గాంధీ హాస్పిటల్ వద్ద గాంధీ విగ్రహం ఏర్పాటు

## - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని గాంధీ హాస్పిటల్ ప్రధాన గేటుముందు భారీ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయను న్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపా రు. శనివారం మున్సిల్ ప రిపాలన శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో కలిసి గాంధీ హాస్పిటల్ వద్ద పరిశీలించారు. 16 అడుగుల గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు గార్డెనింగ్, లైటింగ్ ఇతర అభివృద్ధి పనులు సుమారు రూ. 2కోట్లతో చేపట్టనున్నట్లు తెలిపారు. హెచ్ఎండీఏ అధికారులు మంత్రికి అభివృద్ధి పనుల నమూనా ప్రదర్శించడం ద్వారా వివరించారు. ముందుగా బన్సీలాల్‌పేట్ మెట్లబావి వద్ద జరుగుతున్న అభివృ ద్ధి పనుల ను పరిశీలించారు. పనులను మరింత వేగంగా చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజులలో బన్సీలాల్‌పేట్ మెట్లబావి ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని వివరించారు. నిజాం కాలంనాటి మెట్లబావి పునరుద్దరణ, ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనులలో భాగంగా రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బావి పరిసరాలలోని భవనాలు అన్నిటికి ఒకే రకమైన కలర్ వేయడం జరుగుతుందని, దీంతో ఈ ప్రాంతం ఆకర్షణీయంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వాటి ని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సుందర్శన్ ఎలక్ట్రికల్ డీఈ శ్రీధర్, జలమండలి జీఎం రమణారెడ్డిలు పాల్గొన్నారు.


విగ్రహం ఏర్పాటుకు పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

# 30న జాతీయ క్రీడా పురస్కారాలు

**సైఫాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ఆధ్వర్యం లో భారత రత్న మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్స వాన్ని పురస్కరిం చుకుని ఈ నెల 30న బిర్లా మందిర్‌లోని భాస్కర ఆడిటోరియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ సంస్థల ప్రధాన కార్యద ర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో ఉత్తమ క్రీడాకారులకు క్రీడారత్న అవార్డులతోపాటు ఉత్తమమైన కోచ్‌లకు క్రీడా సేవా రత్న అవార్డుల ను ప్రదానం చేస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉత్సవాల కు ఆ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు.


రూ.3లక్షల చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

# మునుగోడు అసెంబ్లీ టికెట్ బిసిలకు కేటాయించాలి

**సైఫాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బిసిలకే అన్ని రాజకీయ పార్టీలు సీటు కేటాయించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉమ్మడి అభ్యర్థిని రంగంలోకి దించుతామని హెచ్చరించారు. శనివారం గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం 1967 ఏర్పడిందని నాటి నుంచి ఏ రాజకీయ పార్టీ బిసి అభ్యర్థికి టికెట్ కేయించనట్లు దాఖలాలు లేవని, నియోజకవర్గంలో 70 శాతానికిపైగా బిసి ఓటర్లు ఉన్నారని కాని రాజకీయ పార్టీలు మాత్రం బిసిలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటి వరకు మునుగోడు అసెంబ్లీకి 12 సార్లు ఎన్నికలు జరిగాయని 4 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం, 1 శాతం ఉన్న వెలమ సామాజికి వర్గం ఎమ్మెల్యేలుగా ఎన్నికైనారే తప్పా బిసిలకు అవకాశం కల్పించకుండా రాజకీయ పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. బిసి అభ్యర్థికి ఏ రాజకీయ పార్టీ సీటు కేటాయిస్తుందో ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని, బిసిలంతా ఏకమై గెలిపించుకుంటామన్నారు. లేని పక్షంలో తమ జెఎసి తరపున ఒక బిసి అభ్యర్థిని ఎన్నికల భరిలోకి దించుతామని ఆయన హెచ్చరించారు. బిసి దళ్ అధ్యక్షుడు కుమారస్వామి, దూదేకుల సంఘం అధ్యక్షుడు సత్తార్‌సాహెబ్, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మా, దామోదరాచారి, మాధవి, శైలజ, మహిందర్‌నాయుడు, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యుగంధర్‌రెడ్డి

# ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్‌చేసుకోవాలి

**అడ్డగుట్ట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి కార్మిక కో-అపరేటీవ్ క్రెడిట్ సొసైటీ సికింద్రాబాద్ సభ్యులకు, కార్మికులకు ఇన్సూరెన్స్ చే యించుకుంటే అకస్మాత్తుగా, అనారోగ్యం, ప్రమాదవశాత్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.3 లక్షల బీమా అందజేయడం అభినందనీయమని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసీ లో పనిచేసిన ముత్యాలు అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. జిహెచ్ఎంసి కార్మిక కో-అపరేటీవ్ సొసైటీలో సభ్యత్వం తీసుకుంటే ఇలాంటి బెన్‌ఫిట్స్ ఉంటాయన్నారు. ఈ సొసైటీలో 1055 మందికార్మికులు సభ్యులుగా ఉన్నారన్నారు. గత జూలై 2న ఇన్సూరెన్స్ చేయించుకున్న తరువాత అదే నెల 10న ముత్యాలు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సొసైటీ కమిటీ ఇన్సూరెన్స్ కమిటీకి దరఖాస్తూ చేసి మృతుడి కుటుంబానికి మంజూరైన 3 లక్షల చెక్కును అందజేస్తున్నామన్నారు. అందువల్ల జిహెచ్ఎంసీలో పనిచేసస్తున్న ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బి.యాదగిరి, ఉపాధ్యక్షులు ఇ.క్రిష్ణ, కార్యదర్శి ఎస్.సంజీవ, కోశాధికారి దశరత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం : డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

**అల్వాల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** పేదలకు సేవా దృక్పథంతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నామని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఓల్డ్‌అల్వాల్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియకు సంబంధించి రికార్డులను పరిశీలన చేశారు. ఉద్యోగులు హాజరు పట్టి, ఐపి, ఓపి, ఇమ్యూనైజేషన్ ఫలితాలను సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణా డయాగ్నసిస్ , ఈసీజీ, ఎక్స్‌రే రిజిస్టర్లు పరిశీలించారు. వైద్య ఆరోగ్య ఆయుష్ శాఖకు చెందిన కర పత్రికను ఆవిష్కరించారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సిబ్బంది పని చేయాలని ఆయన కోరారు. పేదలకు ఉన్న వనరులు ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారిణి ప్రసన్న లక్ష్మీ, డాక్టర్ అనగ్ సిబ్బంది రాధిక, అనురాధ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యసేవలకు సంజీవిని సిఎంఆర్ఎఫ్

## - ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** పేద ప్రజల వైద్య ఆరోగ్య సేవలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) ఎంతో తోడ్పాటును అందిస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీనగర్, కవాడీగూడ, బోలక్‌పూర్ డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైనా చెక్కుల ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, ఆయా డివిజన్‌లకు చెందిన అధ్యక్షులు ఎం.రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యా దవ్, వై.శ్రీనివాస్, నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్, రహీం, శేఖర్, శంకర్‌గౌడ్, సాయి, గోవింద్‌రాజ్, శ్రీకాంత్, పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కోటాది రూపాయలను ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన అర్హులైన లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

# మట్టి విగ్రహాలను వినియోగించుకోవాలి

## - డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ప్రజలు వినాయక పండుగ కోసం మట్టి విగ్రహాలను వినియోగించు కోవాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ప్రజల ను కోరారు. అంతే కాకుండా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కుంటల్లో వాటి నిమజ్జనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం సీతాఫల్ మండిలోని క్యాంపు కార్యాలయంలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ దశరథ్, రవీందర్,కార్పొరేటర్ సునీత, నేతలు కిషోర్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్ ఇతర నేతలు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ :** బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో సీఎంఆర్ఎఫ్ చెక్కలను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇంటింటికి తిరుగుతూ పత్రాలను అందజేశారు. వైద్య రంగం ఖరీదైన వ్యవహారంగా మారకుండా తమవంతు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ, రామేశ్వర్‌గౌడ్, కిషోర్‌గౌడ్, సుంకు రాంచందర్, బెజ్జంకి రాజేశ్, సుమలత, సుజాత, కంది నారాయణలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి


సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని రకాల ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని సొసై టీ ఫర్ అడ్వకేట్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షు లు జిల్లా రమణారావు మాట్లాడుతూ న్యాయం కోసం పాటుపడే న్యాయవాదు లకే రక్షణ లేకుండా పోయిందన్నారు. న్యాయవాదుల విలువైన ప్రాణాలు కిరాయి గుండాలు, రౌడీముకల చేతుల్లో కోల్పోవాల్సిన దుస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యు త్తమన పోలీస్ వ్యవస్థగా చెప్పుకుంటున్న హైదరాబాద్ పోలీసులు న్యాయవాదులకు రక్షణ కల్పించక పోవడం పోలీసు వ్యవస్థ లోపం అన్నారు. గతంలో న్యాయవాది వామనరావు దంపతులు, హనుమకొం డలో మల్లారెడ్డి లాంటి వారు కిరాయి గూండాల చేతిలో హతమయ్యారని, న్యాయవాదులు కేసులు తీసుకోవాలంటే భయపడాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా నిజాం కళాశాలలో తీజ్ పండగ

**సైఫాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** బంజారాల పవిత్రమైన పండుగ శనివారం నిజాం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పండగ కార్యక్రమంలో కళాశాలలోని లంబాడీ సామాజిక వర్గానికి చెందిన అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు సీతారామ్‌నాయక్, జీవన్‌లాల్, హన్మంత్‌నాయక్, ప్రిన్సిపల్ బీమానాయక్, సంజీవ్‌నాయక్, నెహ్రూనాయక్, అబిడ్స్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాదర్‌రావు, నిజాం కళాశాలకు చెందిన విద్యార్థులు వంశీనాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలకు అత్యంత పవిత్రమైన తీజ్ పండగను ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో లంబాడీ జాతీ జరుపుకోవాలని, బతుకమ్మ పండుగవలే ఈ పండుగను కూడా ట్యాంక్‌బండ్‌పైన జరుపుకోవాలని సూచించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లంబాడీలు ఈ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. పెళ్ళికాని అమ్మాయిలకు మంచి భర్త లభించాలనే ఉద్దేశ్యంతో 9 రోజుల పాటు భక్తి శ్రద్దలతో ఉపవాసాలు ఉంటారని వారి కోర్కెలు నెరవేరాలని అకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీ జాతిని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.


తీజ్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పురుషోత్తం

# రక్తదానం చేద్దాం ప్రాణాలు కాపాడుదాం

## - ఈడి పురుషోత్తం

**కంటోన్మెంట్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుతామని ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.పురుషోత్తం తెలిపారు. స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్, పికెట్ డిపో మేనేజర్ సురేశ్, విజిలెన్స్ ఆఫీసర్ బావ్ రావ్, రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ఇనిస్టిట్యూట్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సరిత, డాక్టర్ అరుణ, సిస్టర్ సువాసినీలు రక్తదాన్ని సేకరించారు.

# శివనగర్ మంచినీటి లీకేజీలు పరిష్కరిస్తాం

## - కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

**అల్వాల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** శివనగర్ వాసులకు నూతనంగా మంచినీటి పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ తెలిపారు. శనివారం శివనగర్‌లో మంచినీటి లీకేజీలను కార్పొరేటర్ పరిశీలించడం జరిగింది. గ్రామ పంచాయితీ కాలం నాటి పైపులైన్లు నేటికి కొనసాగుతున్నాయని బస్తీ వాసులు తెలిపారు. ఇటీవల కొంత కాలంగా లీకేజీలు అధికంగా అవుతన్న నేపథ్యంలో మురికి నీరు సరఫరా అవుతోందన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని బస్వీ వాసులకు కార్పొరేటర్ హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనీల్ కిషోర్, జనార్ధన్, దేవయ్యగౌడ్, శంకరయ్య, సంతోష్, మల్లేష్, రామక్రిష్ణ, లక్ష్మీ, ఉదయ్, స్వప్న పాల్గొన్నారు.


లీకేజీలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

# ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మెహిదీపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులందరు ప్రశాంతవాతవ రణంలో జరుపుకోవాలని కార్వాన్ -13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మా కోరారు. శనివారం కార్వాన్ నియోజకవర్గానికి చెందిన గణేష్ మండప నిర్వాహకులతో పాటు జీహెచ్ఎంసీ, స్థానిక పోలీసులు, వివిధ శాఖలకు సంబంధించిన అ ధికారులతో ఖైరతాబాద్‌లోని సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నర్సింహ్మా అధికా రులకు, మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండప నిర్వా హకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. స్థానికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత అధికారులను మండప నిర్వాహకులు సంప్రదించాలన్నారు. సమావేశంలో కార్వాన్ నియోజకవర్గ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్, లంగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, డివిజన్‌ల కన్వీనర్‌లు శ్రీకాంత్‌సాగ్, జగదీష్, భరత్‌కుమార్, రాజేష్, సాయి, శివ, వెంకట్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మండప నిర్వాహకులతో సమావేశమైన అధికారులు

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ అన్నారు. జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం శ్రీభవాని శంకర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా శ్రీభవాని శంకర స్వామి వారికి అష్టోత్తర శత కళాభిషేకం జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఘోర పాశుపతి హోమం, నిర్వహించారు. స్థానిక శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ స్థానిక కార్పొరేటర్ దేదీప్యవిజయ్‌కుమార్, ఆలయ చైర్మన్ సిహెచ్‌చిన్నరమేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 28ఆదివారం శ్రీసరస్వతి హోమం, దక్షణ మూర్తి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాది కారి జయరామయ్య, చైర్మన్ చిన్న రమేష్‌లు పేర్కొన్నారు.


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

# నిస్వార్థసేవకు మారుపేరు మదర్ థెరిస్సా

## - కోలేటి దామోదర్‌గుప్తా

**రవీంద్రభారతి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచశాంతి, సామాజిక నిస్వార్థ సేవకు మారుపేరు భారతరత్న మదర్ థెరిస్సా అని, ఆమె ప్రపంచ ప్రజానీకానికి అందించి సేవలు వెలకట్టలేనివని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. తరతరాలు ఆమె సేవలను ఆదర్శంగా, స్పూర్తిగా తీసుకొని తమ బాధ్యతగా సమాజసేవకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.ఆర్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కరించుకొని సమాజానికి వారివారి రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు మదర్ థెరిస్సా సేవా పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. సంస్థల అధిపతులు కె.మురళీమోహన్‌రాజు, ఎస్.రామచంద్రరావుల నిర్వహణలో జరిగి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కోలేటి దామోదర్‌గుప్తా, తెలంగాణ రాష్ట్ర టూరిజంశాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్తలు విశిష్ట అతిథులు సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, డా. కె.రవికాంత్, బసవరాజు శ్రీనివాస్, డా. ఎం.రఘునాథరావు, ఎస్.వి.రమేష్‌బాబు, బాలాజీశర్మ తదితరులతో కలిసి ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పించి ఉన్నం సుబ్బారావు, ఎం.రామచంద్రారె డ్డి, పి.గీతాంజలి, తిరుపతివర్మ, డి.అశోక్, ఎస్.కులకర్ణి తదితర మొత్తం 20మందిని వారి సేవలకు గుర్తింపు, ప్రోత్సాహకంగా మదర్ థెరిస్సా పురస్కారాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.


పురస్కారగ్రహీతలతో దామోదర్, శ్రీనివాసగుప్త, దైవజ్ఞశర్మ, మురళీమోహన్‌రాజు రామచంద్రరావు

# బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

## - సెషన్స్ జడ్జి పాపిరెడ్డి

**నాంపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** చిన్నతనం నుండే బాలికలు, పిల్లలందరూ చక్కగా ఉన్నత చదువులను అభ్యసించి అన్నిరంగాల్లో గొప్ప రాణించి ఇటు కన్న తల్లిదండ్రులకు, అటు మాతృదేశా నికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి అన్నారు. శనివారం ఆయన 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, 5వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రాధిక, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్‌లతో కలిసి నింబోలిఅడ్డలోని బాలికల వసతి గృహాన్ని సం దర్శించి, అక్కడి పరిసరా లను, పరిశుభ్రతను, వంట గదిని, బాలికలకు అందిస్తున్న వంటలను పరిశీ లించారు. అలాగే బాలికలకు కుట్టు మిషన్లు, బ్యూటీషియన్ కోర్సుకు సంబంధించిన క్లాసులను పాపిరెడ్డి ప్రారంభించారు. బాలికలు చదువుతోపాటు తమకు నచ్చిన వృతివిద్యా కోర్సులను తప్పక నేర్చు కొని అత్యున్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. వ్యాయామం, యోగాలు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి, ఉల్లాసానికి, పెరుగుదల, జ్ఞాపకశక్తి పెంపొందడానికి ఎంతగానో ఉపయోగపడతాయని, వీటికి ప్రతీరోజూ తగిన సమయాన్ని కేటాయించి క్రమం తప్పకుండా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులు గా, చైతన్యవంతులుగా ఉండాలని సూచించారు. బాలికల వసతిగృహం సూపరింటెండెంట్ మైథిలి, సిబ్బంది పాల్గొన్నారు.


సూచనలిస్తున్న జడ్జి పాపిరెడ్డి, కుశ, రాధిక, రాధిక జైశ్వాల్, మైథిలి తదితరులు

# ఆయుర్వేద కళాశాలకు పంచకర్మ చికిత్స పరికరాల అందజేత

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** పవర్‌గ్రీడ్ కార్పొరేషన్ యాజమాన్యం, కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్(సామజిక బాధ్యతనిది అని సిఎస్ఆర్) అంతర్గతంగా 2021-22 సంవత్సరానికి గాను డా.బిఆర్‌కెఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు సుమారు రూ.27.7లక్షల పంచకర్మ చికిత్స పరికరాలను శనివారం అందజేశారు. అదే విధంగా స్నాతక స్నాతకోత్తర పరిశోధలకు ఉపయోపడే పరికరాలను ఆయు ర్వేద కళాశాల ప్రిన్సిపల్ డా.విజయగణేశ్వరరెడ్డి, ఇతర అద్యాపక బృందం సమక్షంలో పవర్‌గ్రీడ్ సీనియర్ మేనేజర్ జివిరావు అందజేశారు. ఈసందర్భంగా పవర్‌గ్రీడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ ఆయుర్వేద కళాశాల అను బంద ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో దీర్ఘకాళిక వ్యాధులకు చికిత్సలు ఉన్నత ప్రమాణంతో జరుగుతున్నాయని మరిన్ని మెరుగైన చికిత్సల కోసం సిఎస్ఆర్ పథకం ద్వారా చేసే ఆర్థిక సహాయంతో ఈసేవలు మరింత అభివృద్ధి పొందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అదే విధంగా పవర్‌గ్రీడ్ సంస్థ సినియర్ మేనేజర్ జివి రావు మాట్లాడుతూ పవర్‌గ్రీడ్ సంస్థ ద్వారా ఆయుర్వేద కళాశాలకి వైద్య పరికరాలను అందించడం ద్వారా సమాజానికి మరిన్ని సేవలు చేసిన ఫలితం లభిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గణేశ్వర్‌రెడ్డి సీనియర్ ప్రొఫెసర్ (పిజి) డాక్టర్. అనసూయ, ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ కాంతం, ప్రొఫెసర్ డాక్టర్ విజయలక్ష్మీ, ప్రొఫెసర్ సులోచన, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పరికరాలను అందజేస్తున్న జివి.రావు

# ఎంఎంటిఎస్ ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతి

**నాంపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలోని హైటెక్‌సిటీ బోరబండ రైల్వేస్టేషన్ల మధ్య ఎంఎంటిఎస్ రైలు రాకను గమనిం చక పట్టాలను దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన దుర్ఘటన శుక్ర వారం తెల్లవారుఝామున జరిగింది. జీఆర్‌పి హెచ్‌కానిస్టేబుల్ శ్రీనివాసు తెలిపిన వివరాల ప్రకారం హైటెక్‌సిటీ బోరబండ రైల్వేస్టేషన్ల మధ్య కిలో మీటర్లు నంబరు 171/18-22 వద్ద గుర్తుతెలియని యువకుడు పట్టాలు దాటు తుండగా వేగంగా వస్తున్న ఎంఎంటిఎస్ రైలు నంబరు 47195 ఢీకొని రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు వయస్సు 30-35 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు. నల్లజుట్టు, గుండ్రని ముఖం. కుడిభుజంమీద సూర్యుడి పచ్చబొట్టు ఉంది. మృతుడు నలుపు, తెలుపు, ఆకుపచ్చ రంగుల గీతల టీషర్టు, నల్లరంగు జీన్‌ప్యాంటు ధరించి ఉన్నాడు. పంచనా మా అనంతరం మృతుడు శవాన్ని ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుడు సంబంధీకు లు పూర్తి వివరాలకు నాంపల్లి జీఆర్‌పి పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసు మొబైల్ నంబరు 984 8816 334లో సంప్రదించవచ్చునని తెలిపారు.

# ప్రజాసంగ్రామ యాత్రకు తరలిన బీజేపీ శ్రేణులు

**ధర్నాచౌక్, ఆగస్ట్ 27, ప్రభాతవార్త :** బండి సంజయ్ మూడో విడత చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు కవాడిగూడ నుండి బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియం నుండి బహిరంగ సభకు బీజేపీ నాయకులు బస్సులో బయల్దేరారు. స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ జెండా ఊపి బస్సు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు రాజాగౌడ్, పరిమళ్‌కుమార్, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, జి.వెంకటేష్, మహేందర్‌బాబు, కే.ఆంజనేయులు, గంట శ్రీను, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

# మత విద్వేషాలకు పాల్పడితే ఉక్కుపాదంతో అణిచివేయాలి

**సైఫాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్త :** ప్రశాంతమైన హైదరాబాద్ నగరంలో మత విద్వేషాలను, ఘర్షణలను సృష్టిస్తున్న ఎంఐఎం, బిజెపిలపై ఉక్కుపాదం మోపాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంఐఎం, బిజెపి హైదరాబాద్ నగరంలో సామాజిక అనిశ్చత, అశాంతి, అశాంతి వ్యాప్తి చేస్తూ పెను ప్రమాదం తీసుకువస్తున్నాయని ఆరోపించారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం, విరోధాలు సృష్టించడం, రెచ్చగొట్టడం, మత విద్వేషాల ప్రసంగాలు చేయడం వంటి నీచమైన అటలు ఆడటం ఆ పార్టీలకు పేటెంట్‌గా మారాయని ఆరోపించారు. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ప్రజల మత, కుల, వర్గ భావోద్వేగాలను నిర్లజ్జగా ఉపయోగించుకోవడాన్ని ప్రభుత్వం అడ్డుకోవాలని, మత పరమైన మార్గాల ఆధారంగా ఎన్నికల ప్రచారానిన నిరోధించడానికి ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123ను కఠినంగా అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆయన కోరారు.

# ప్రజా సంగ్రామ యాత్రకు తరలిన బిజెపి నాయకులు

**యూసుఫ్‌గూడ, ఆగష్టు27, ప్రభాతవార్త :** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్ర మూడవ విడత ముగింపు సభకు పెద్ద ఎత్తున నియోజక వర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్ళారు. హనుమకొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రహ్మత్‌నగర్ నుంచి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిది కొలన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివెళ్ళారు. రామ్‌దారిబా బా, గణేష్, ఆనంద్, భాస్కర్, అట్లూరి రామకృష్ణ, కనకరాజు, కిలారి మనోహర్, పాల్గొన్నారు.

## కెసిఆర్ విఆర్ఎల పట్ల సవతి తల్లి ప్రేమ



నందిగామలో విఆర్ఎల సమ్మెబాట 34వ రోజులో పాల్గొన్న విఆర్ఎలు

**నందిగామ ఆగస్టు27,ప్రభాతవార్త :**
అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన న్యాయమైన హామీలను నెలబెట్టు కోవాలని,రాష్ట్రంలో పని చేస్తున్న విఆర్ఎల పట్ల సవతి తల్లీ ప్రేమ చూపతున్నారని విఆర్ఎలు ఆరోపించారు.విఆర్ఎల సమ్మె 35వ రోజుకు చెరిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 23వేల మంది విఆర్ఓలు సమ్మె బాట పట్టిన సిఎం సార్ కు కనికరం రావడం లేదన్నారు.విఆర్ఎలకు పేస్కేలు ఇవ్వాలని,అర్హులైన వారికి పదోన్నతులు,వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే కార్యచరణ చెపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.నందిగామ తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెల్లో చెగూరు పెద్ద నర్సింహ్మా,చిన్న నర్సింహ్మా,క్రిష్ణయ్య,రమేష్,యాదయ్య,గోవు నర్సింలు,కావలి యాదయ్య,కమలమ్మ,యాదమ్మ,అంజయ్య,కావలి జంగయ్య,మార్క నర్సింలు, తదితరులున్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు27,ప్రభాతవార్త :**
నిరుపేదల పాలిట సిఎం సహాయనిధి పథకం వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ తండాకు చెందిన అనితకు రూ.17వేల ఐదు వందలు,ఎస్ కమ్మెకు రూ.30వేలు,అంతారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ రూ.11వేలు,ఎం పార్వతమ్మకు రూ.16వేల రూపాయలు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**చుక్కాపూర్ గ్రామంలో :** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన దేశం పద్మకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.35వేల చెక్కును శనివారం బాధిత ఇంటికి వెళ్లి అశోక్ రెడ్డికి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ మామిళ్లపల్లి వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్,వార్డు మెంబర్ భీష్మాచారి,రంగారెడ్డి,పర్వత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నాగారం ఆగస్టు27,ప్రభాతవార్త :**
ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ర్యాల ప్రియాంక అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 11వ.వార్డు టీచర్స్ కాలనీలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ట్రినిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం స్థానిక కౌన్సిలర్ ర్యాల ప్రియాంక అనిల్ యాదవ్ ప్రారంభించారు.మెగా హెల్త్ క్యాంపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు దాదాపు 200 మంది రోగులకు థైరాయిడ్,షుగర్,బిపి,కొలెస్ట్రాల్,కంటి ,డెంటల్,అనుభవ వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.అనంతరం మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పటల్ మెనేజింగ్ డైరెక్టర్ ఎస్డిఎస్ రాజు,డాక్టర్ ప్రగతి,హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అమృత్ రాజ్,హాస్పిటల్ ఇన్‌చార్జ్ ఇలీజెబిత్,ర్యాలీ అశోక్ యాదవ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంజమ్మను పరామర్శించిన నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వట్టెల అంజమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న నాయకులు శనివారం ఆస్పతికి వెళ్లి అమెను పరామర్శించిన మనోధైర్యం చెప్పారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అంజమ్మను పరామర్శించిన వారిలో రాంపూర్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హరి మోహన్ రెడ్డి,సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎం.కృష్ణ గౌడ్,చైర్మన్ వి.శ్రీశైలం యాదవ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికల యాదయ్య,కటికల యాదగిరి,టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు తదితరులు ఉన్నారు.

## పేదలకే సేవ చేయడమే ఉప్పల ట్రస్టు ధ్యేయం

### -తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

**ఆమనగల్లు, ఆగస్టు27, ప్రభాతవార్త:**
పేద ప్రజలకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని ఉప్పల చారిటుబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ అన్నారు. దశాబ్దాల కాలంగా ఉప్పల ట్రస్టు ద్వారా అనేక రకాల సేవలనందించామని, భవిష్యత్తులో సేవలను మరింతగా విస్తరిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన570కిపైగా విద్యార్థులకు ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా స్పోర్ట్స్ యూనిఫారం క్రింద టీషర్ట్సు అందజేశారు. శనివారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణి కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపిటిసి నిర్మళ శ్రీశైలంగౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, విద్యా కమిటీ చైర్మన్ పద్మావతితో కలిసి ఆయన విద్యార్థులకు టీషర్ట్సు పంపిణి చేశారు. ఈసంధర్భంగా ఉప్పల వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాకారం చేసుకునే దిశలో పయనించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం పొంది, మంచి ఫలితాలు రాబట్టినప్పుడే ప్రజలలో సర్కారు బడులపై మరింత విశ్వాసం పెంపొందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎక్కడా కృంగిపోకుండా క్రమబద్ధమైన చదువును అనుసరిస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించి సమాజంలో కీర్తి ప్రతిష్టతలు పొందుతారన్నారు. దాతృత్వంలో ఉన్న తృప్తి సంపాదనలో ఉండదని ఉప్పల వెంకటేశ్ పేర్కొన్నారు. అంతకు ముందు విద్యార్థులు ఉప్పల వెంకటేశ్‌ను గులాభి రెక్కలు చల్లుతూ పాఠశాలలోకి ఆహ్వానించారు. సరస్వతి విగ్రహానికి పూజ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దార్ల చిత్తరంజన్, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, శ్రీశైలం గౌడ్, పిఈటి సుశీల, ప్రేమకుమారి, దూసకంటి శ్రీధర్, యాదయ్య, జగన్ ఎన్ఎస్ఆర్, ఫరీద్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# అసైన్డ్ భూమి పోరాట సమితి ముఖ్యనాయకుల సమావేశం

**-అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేంత వరకు పోరాటం**
**-రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్**



**మొయినాబాద్ అగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర అసైన్డ్ భూమి పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు సినియర్ హైకోర్ట్ ఆడ్వకేట్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నాయకులు, మండలాల అద్యక్షులు హాజరయ్యారు, ఈ సందర్భంగా కలకోట మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసైన్డ్ భూములను ఎట్టి పరిస్దితిలో పట్టా భూములుగా మార్చేంతవరకు రాష్ట్ర ఎసైన్డ్ భూముల పోరాట సమితి ప్రజాస్వామిక ఉద్యమాన్ని ఆపేదిలేదని అన్నారు, 1977లో ఏర్పాటుచేసినటువంటి పిఓటి యూ చట్టం అది అసెంబ్లి రైతుల పట్ల శాపంగా మారిందన్నారు, ప్రస్తుతం అసైన్డ్ భూమి పోరాట సమితిలో పనిచేస్తున్న నాయకులు రాష్ట్రంలోని ప్రతి జిల్లా, మండల కమీటిలు వేయాలని రాష్ట్రంలోని రైతులను ఏకము చేసి ఉద్యమించాలన్నారు, ప్రతి మేధావులు, సామాజిక ఉద్యమ నాయకులు, ప్రతి ఒక్కరు నిరుపేదల కోసం చేస్తున్న ఉద్యమానికి ఊరిపి పోయాలని ఈ సందర్భంగా కోరారు, గత రెండు సంవత్సరాలుగా ఎబిఎస్ అసైన్డ్ భూమి సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా పనిచేస్తున్న ఉప్పరి శ్రీనివాస్ కు రాష్ట అధ్యక్షడిగా బాధ్యలు అప్పగించారు, ఈ సందర్భంగా ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ... నా పై నమ్మకం ఉంచి నాకు రాష్ట్ర అద్యక్ష బాధ్యతలు ఇచ్చినటువంటి, వ్యవస్దాపక అద్యక్షులు కలకోటి మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అతిత్వరలో మన జెండా, ఎజెండా, కండువాతో జెండా ఎగరవేస్తామని, త్వరలోనే జెండాను ఆవిష్కరిస్తామని హామిఇచ్చారు, ఈ సందర్భంగా వివిధ మండలాల, జిల్లా నుండి వచ్చిన నాయకులకు దన్యవాదాలు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో హోసన్న దయానంద్, మహేశ్వరం నియోజక వర్గ ప్రసిడెంట్, మొయినాబాద్ మండల ప్రసిడెంట్, మాల రాజు, వైస్ ప్రసిడెంట్ క్యామ రవిందర్ యాదవ్, చేగూరి ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న షాబాద్ ఇన్స్పెక్టర్ అశోక్

సమావేశానికి హాజరైన మండల ప్రజలు

**షాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని షాబాద్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలిపారు. శనివారం షాబాద్ ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. వినాయక చవితి, దసర, దీపావళి పండుగలను రానున్న నేపథ్యంలో ప్రజలు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామానికి ఒక్క వినాయకుడినే పెట్టాలన్నారు. అది కూడా మూడు అడుగులు మాత్రమే ఉండాలన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలకు మన గ్రామాల ప్రజలు పట్టించుకోనవరం లేదన్నారు. డీజేలు, రికార్డింగ్ కార్యక్రమాలు నిషేదమని స్పష్టం చేశారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. అందరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ క్రాంతికుమార్, ఎస్సైలు సత్యం, మహేశ్వర్‌రెడ్డి, ఏఈ నరేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి... మరొకరి ప్రాణాలను కాపాడండి

**- షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్‌కుమార్**
**- ఆర్టీసీ మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**



రక్తదానం చేస్తున్న యువకులు

**షాద్‌నగర్, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
దానం చేసే ప్రతి రక్తము మరొక వయక్తి జీవన్మరణ సమస్యకు పరిష్కారం చూపుతుందని, రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. శనివారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏబీవీ హాస్పిటల్, రెడ్‌క్రాసన వారి సంయుక్త సహకారంతో డిపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదాన శిబిరానికి షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం చేయడంతో ఆపద సమయంలో మరొకరి ప్రాణాలు కాపాడుకోగలుతామని, రక్తదానం చచేయడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం చేయడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ వారికి సరైన అవగామన కల్పించాలన్నారు. ప్రమాదంలో గాయపి అధిక రక్తస్రావం ఏర్పడితే రక్తం కొరత ఏర్పాడుతుందని, రోడ్డు ప్రమాదాలు, క్యాన్సర్ చికిత్సలు, తలసేమీయా చికిత్సలు, ప్రసవ సమయంలో రక్తం ఎంతగానో అవసరం పడుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్టీసీ మేనేజర్ సురేఖ మాట్లాడుతూ... ఎమార్జెన్సీ సమయంలో రక్తం చాలా అవసరమని, రక్తదానం చేసే వాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితిలో ఇంకొకరి ప్రాణాలు కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు. ఎల్లప్పుడు ప్రయాణికులను గమ్యస్తానాలకు చేర్చే ఆర్టీసీ సిబ్బంది రక్తదానం చేయడంలో సహితం ముందుంటారని ఆమె అన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాన్ని చేపట్టిన ఆర్టీసీ సిబ్బంది తమ వంతు సహాయ సహాకారాలు ఎల్లప్పుడూ అందిస్తున్నారని ఆమె కొనియాడారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణదాతలుగా నిలబడిన ప్రతి ఒక్కరికి ఆర్టీసీ తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు ఆనందరావు, కృష్ణయ్య, ఆర్టీసీ సిబ్బంది అర్జున్, వెంకటేష్, ఆంజనేయులు, రెడ్ క్రాస్ డాక్టర్లు లీజా, రఘువరన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### -తాండూరు గ్రామీణ సిఐ.రాంబాబు

**యాలాల అగష్టు 27,ప్రభాతవార్త :**
వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రతి ఒక్కరూభాద్యత వహించాలని తాండూరు రూరల్ సిఐ.రాంబాబు పిలుపునిచ్చారు.శనివారం యాలాల ఎస్ అరవింద్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచు,ఎంపిటిసి,ప్రజా సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో శాంతిసమావేశం నిర్వహించారు.వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజాప్రతినిధులు పలు సూచనలు,సలహాలు,అభిప్రాయాలను విన్నవించారు. ముఖ్యంగా నిమజ్జనానికి రెండ్రోజుల ముందు గ్రామాల్లో బెల్టు షాపులు మూయించాలని కోరారు.అదేవిధంగా మంటపాల వద్దడిజేలు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగ సిఐ మాట్లాడుతూ గణేష్ మంటపాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యుత్తు సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మంటపాల వద్ద మద్యం సేవించరాదన్నారు.జూదం ఆడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని రాంబాబు హెచ్చరించారు.చట్టవ్యతిరేక శక్తులను ప్రజాప్రతినిధులు ప్రోత్సహించరాదన్నారు.అన్యమతాలను కించపరిచే చర్యలు ఉండరాదని ఆయన సూచించారు.ఐకమత్యానికి ప్రతీకగా జరిపే వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.ఎంపిపి బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ నిమజ్జన సందర్భంలో అందరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.నియమ నిబంధనలకు లోబడి పండుగను జరుపు కోవాలని బాలేశ్వర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన నిందితుడి రిమాండ్

**-5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న వైనం**



ద్విచక్రవాహనాలను చోరీ చేసిన నిందితున్ని అరెస్ట్ చేసిన శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, పాల్గొన్న ఎస్ఐలు,సిబ్బంది

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట పోలీసులు నిమ్మాటి శ్రీకాంత్ అనే నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పెద్దపల్లి జిల్లా ఓదెలా మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నిమ్మాటి శ్రీకాంత్ ద్విచక్ర వాహనాలను చోరీ చేయటం జరిగిందన్నారు. ఆ నిందితుని నుంచి ఐదు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజు గౌడ్

**తాండూరు ఆగస్టు27,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా టిఆర్ఎస్ సీనియర్ నేత రాజు గౌడ్ ( సుశీల్ కుమార్ గౌడ్) నియామకం అయ్యారు.ఈ మేరకు విద్యాశాఖ శనివారం జీవో 88ను జారీ చేసింది.గత ఏడాది మార్చిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరుకే చెందిన మురళీ కృష్ణ గౌడ్‌కు ఇప్పించారు.ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న మురళీగౌడ్‌ను డైరెక్టర్‌తో పాటు చైర్మన్ పదవి నుంచి తొలగించారు.ప్రస్తుతం వెంటనే చైర్మన్‌గా రాజు గౌడ్ నియమించారు.మరోవైపు చైర్మన్‌గా నియామకమైన రాజు గౌడ్ మాట్లాడుతూ...తనకు పదవి అప్పగించిన ముఖ్యమంత్రి కెసిఆర్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, జిల్లా ఇంచార్జీ మంత్రి సబితారెడ్డి,ఎంపి రంజీత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకంను మద్దతు తెలిపిన జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు డాక్టర్ ఆనంద్, రోహిత్ రెడ్డి,మహేష్ రెడ్డి,నరేందర్ రెడ్డిలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

## హకీంపేట్ ఆర్టీసి డిపోలో మెగా రక్తదాన శిబిరం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**
ఆర్టీసి ఎండి సజనార్ ఆదేశాల మేరకు హకీంపేట్ ఆర్టీసి డిపోలో మెగా రక్తదాన శిబిరంను శనివారం నిర్వహించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛంధంగ ఉద్యోగులు, రాజకీయనాయకులు, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. తూంకుంటలోని విశ్వవిశ్వాని పిజి కాలేజ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల యాజమాన్యంకు, విద్యార్థులకు, అదే విధంగ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు ఆర్టీసి హకీంపేట్ డిపో మేనేజర్ భవభూతి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం భవభూతి, అసిస్టెంట్ మేనేజర్ సునీత, మెకానికల్ ఫోర్‌మెన్ రవికాంత్, ఓఎస్ అంజనేయులు, రాంచందర్, సూపర్‌వైజర్లు ఆర్ఆర్ రెడ్డి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ జెఎస్ రెడ్డి, గోపు శ్రీనివాస్, రమణ, తులసిరామ్, పవన్ కుమార్‌యాదవ్, రమేష్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.



హకీంపేట్ ఆర్టీసి డిపోలో మెగా రక్తదాన శిబిరం జరిగిన దృశ్యం

## డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

**-చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్**

**ఘట్‌కేసర్, అగష్టు 27, ప్రభాతవార్త:**
భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డులోని టీచర్స్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. వర్షాల కారణంగా డ్రైనేజీ పనులు నిలిచిపోయాయని పెండింగ్‌లో ఉన్న పైపు లైను పనులను తిరిగి చేపట్టి ప్రజలకు వరద సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఇంచార్జ్ ఏఇ నరేశ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మారుతీ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**తలకొండపల్లి ఆగస్టు27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన కొప్పు పెంటయ్య ,శానమోని కృష్ణ ,శానమోని మహేందర్,అల్వాల సత్యనారాయణ ,తిరుమణి విష్ణుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ....చీడ పీడల నివారణ చర్యలు పట్ల రైతుల అవగాహన కల్పించారు.ఎలాంటి అపోహాలు ఉన్న అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని ప్రతి రైతు పిఎం కిసాన్ ఈకెవైసి చేసుకోవాలని ఈ నెల 31వరకు చివరి తేది కావున మన మండలంలోని 400మంది రైతులు చేయించుకోవాలని అదే విధంగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులుఎఎఓ రాజు,గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, విష్ణు గౌడ్,పెంటయ్య,శానమోని మహేందర్,,రైతులు,నాయకులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



తలకొండపల్లిలో అన్నదానం చేసిన లైన్స్‌క్లబ్ సభ్యులు

**తలకొండపల్లి ఆగస్టు27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి లైన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు చిన్న కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లైన్స్ క్లబ్ సభ్యులు కొత్త శంకరయ్య,విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అన్నారు.ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నదాన కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు.లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,అంజయ్య గుప్తా,సునంద,మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## చేగిరెడ్డి ఘనపూర్ మాజీ సర్పంచ్ గుండెపోటుతో మృతి

**- గ్రామంలో విషాదచాయాలు...**

**కొందుర్గు, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మాజీ సర్పంచి గొల్ల మల్లేష్‌యాదవ్ మృతి చెందిన సంఘటన జిల్లేడ్ చౌదరిగూడెం మండలం పరిధిలోని చేగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం తనకు గుండె పోటుగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు షాద్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. 1995లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో సర్పంచిగా గెలుపొంది జన్మభూమి వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు గాను ప్రభుత్వం అతనని ప్రత్యేకంగా అభినందించింది. ఆయన మరణ వార్త తెలియడంతో గ్రామంలో విషాదచయాలు అలుముకున్నాయి. బంధువులు, మిత్రులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియాల్లో కొందుర్గు వైస్ ఎంపీపీ పటేల్ రాజేస్‌ఖాన్న, తెరాస ఉమ్మడి మండలం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ ఆఫీజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కూతురులు ఉన్నారు.

## మార్వాడి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం



అన్నప్రసాదం నిర్వహిస్తున్న మార్వాడి సంఘం సభ్యులు

**కొత్తూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
మదన్‌పల్లిలో ప్రతిష్టాపన చేసిన శ్రీశనీశ్వరుని దేవాలయంలో శనిదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కొత్తూర్ పురపాలిక కేంద్రానికి మార్వాడి సంఘం అధ్యక్షుడు బాలాజీ స్వీట్ హౌస్ అరవింద్ మీర్జా ఆధ్వర్యంలో మార్వాడి సంఘం సభ్యులు శని అమావాస్య సందర్భంగా మదన్‌పల్లిలో గల శ్రీశనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున్న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... శనీశ్వరుని ఆలయంలో ముఖ్యవారాలలో ప్రతిసారి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అనవాయితీగా జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం శని అమావాస్య ఉన్నందున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిచ భక్తులకు అన్నదానికి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజు చారి, నిమ్‌చంద్, భవాని శంకర్, సాజన్‌లాల్, రాజు, బంటి, మనోజ్, సుజిత్, వినోద్ తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Malkajgiri Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Raj Kumari Prajapathi, W/o Nandilal Prajapathi,** aged about 46 years, Occupation: Housewife, R/o H.No. 2-274, Medchal Village and Mandal, Medchal-Malkajgiri District, has approached our client for trade fincance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the part and parcel of the Plot No.169/Part (West side portion) admeasuring 106 square yards or 88.61 square meters, in Survey Nos.1091 (Part) and 1092 (full), not covered in any ward and block, Situated at Sathya Nagar Colony of Medchal Village and Municipality, Medchal Mandal, Medchal-Malkajgiri District and bounded by: North: Plot Nos.170 & 205, South: Neighbours Land in Sy.No. 1059 presently 20" Wide Road, East: Plot No.169/Part, West: Plot No.206/Part, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU,**
**Advocate, Hyderabad,**
**Mobile No.9963874156**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Battu Jangaiah, S/o. Edaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **All that the piece and parcel of House bearing No. 1-3-68, admeasuring 198Sq.yards or its equivalent to 165.55 Sq.mtrs, having its plinth area 320Sq.fts, with R.C.C. Roof, Situated at Manthangowrelly Village, Yacharam Revenue Mandal, Ranga Reddy District, under Manthangowrelly Gram-Panchayath and Bounded as follows:-**NORTH : House of Korra Shathru. SOUTH : House of Muthyalamma Gudi. EAST : Road. WEST : House of Nenavath Govind. Towards security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA**
Advocates
H.No.2-19-79/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad-500 039
**Cell: 9948104019**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri.NAKKA SAI KIRAN S/o. Sri. NAKKA SRINIVAS GOUD,** aged about 21 years, Occ: Agriculture, R/o. H.No.2-55, Veloor Village, Wargal Mandal, Siddipet District, Telangana State., has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri.NAKKA SAI KIRAN** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House Bearing H.No.1-96 (PTIN No. 320703600098) in Gramakantam, admeasuring 152 Sq.yds., (House constructed plinth area 420Sft.,), Situated at Residentail Zone, Block No.1, Veloor Village and Grampanchayath, Wargal Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwal, Regn. Dist: Medak at Sangareddy, M.P.P.Wargal, Z.P.P. Siddipet, Telangana State and bounded by North: House of Nakka Mahipal Goud, South: House of Nakka Regonda Goud, East : C.C.Road, West : Open Place of Gulam Hussen.

**Sd/- (P.Srinivasa Rao)**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39. **Cell:9346666438.**

## మంత్రికి మట్టి విగ్రహాన్ని అందజేసిన నాయకులు



మంత్రి మల్లారెడ్డికి మట్టి వినాకుడిని అందజేస్తున్న నాయకులు

**నాగారం ఆగస్టు27,ప్రభాతవార్త :**
పర్యావరణాన్ని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకునికి పూజలు చేయాలని మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ నుండి పలువురు నాయకులు మంత్రి మల్లారెడ్డిని కారా ్యలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు సిలసాగరం భాగ్యలక్ష్మి నాగేందర్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ... త్రికరణ శుద్ధితో ఇంటిలోనే మట్టి విగ్రహాన్ని తయారు చేసి మహాగణనాథునికి పూజలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, నాయకులు, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఆగస్టు27ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ టీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామకమిటీ అధ్యక్షులు మల్లేషం గౌడ్ అన్న చంద్రయ్య ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాలుక అధికారప్రతినిధి టిటి రామునాయక్, కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, కట్టెల రాములు, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, అంజిలయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, కెసిఆర్, తదితరులు పాల్గోన్నారు.

### మహా సంగ్రామ పాదయాత్రలో పాల్గొన్న నరేష్ మహారాజ్



మహా సంగ్రామ పాదయాత్రలో పాల్గొన్న నరేష్ మహారాజ్

**తాండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
మహా సంగ్రామ పాదయాత్రలో మాజీ మంత్రి, స్వర్గీయ చందుమహారాజ్ తనయుడు నరేష్ మహారాజ్ పాల్గొన్నారు. మహా సంగ్రామ పాదయాత్ర ముగింపు సందర్బంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నరేష్ మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బంధి అయిన తెలంగాణకు విముక్తి కలిగించేందకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మహా సంగ్రామ యత్ర చేపట్టారని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



రకదాన శిబిరంలో పాల్గొన్న సభ్యులు

**తాండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
రక్తదానం ప్రాణదానంతో సమానమని పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్స వాల సందర్బంగా శనివారం తాండూరు బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాండూరు ఆద్వర్యంలో సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 26మంది రక్తదానం చేశారు. ఈ సందర్బంగా పలువరు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని. రక్తదానం చేయడం ఎంతో గొప్ప అని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడినవారమవుతామని అన్నారు. రక్తదానం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన వారికి గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బిక్కుమల్ల శ్రీధర్, క్లబ్ అధ్యక్షులు జహీర్ అహ్మద్, కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్, కోశాధికారి యూసుఫ్, సీనియర్ సభ్యులు ఓంప్రకాష్ సోమాని, చంద్రశేఖర్, జుల్ఫికర్ హుస్సేన్, వరప్రసాద్ గానాటే, పసారం బస్వరాజ్, గోపాల కృష్ణయాదవ్, కట్కం వీరేందర్, మల్లెపల్లి మధుసూదన్, గాజుల వీరప్రసాద్, ఆర్‌టిసి డిపో మేనేజర్ ఆండాలు, బ్యాంకు మేనేజర్ ప్రభాకర్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశంకర్, ఆనంద్‌గోపాల్‌రెడ్డి, బ్లడ్ క్యాంపు సూపర్‌వైజర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## 31 లోపు పీఎం కిసాన్ ఈకేవైసీకి నమోదు చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్**

**షాద్‌నగర్, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీకి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం మొగిలిగిద్ద గ్రాంలోని మీ సేవ కేంద్రంలో పీఎం కిసాన్ నమోదు ప్రక్రియను పరిశీలించి అక్కడి రైతులకు తెలిపారు. ఈనెల 31 చవరి తేది ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాల్లో గల రైతులు వెంటనే పీఎం కిసాన్ ఈకేవైసీకి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ప్రతి విడుతకు రూ.2000 చొప్పున మొత్తం 11 విడుతలుగా మండలంలోని మొత్తం 11155 మంది లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మండలంలో 11155 మంది రైతులకు ఇప్పటి వరకు 637 మంది రైతులు మాత్రమే పీఎం కిసాన్‌కు ధరఖాస్తు చేసుకున్నారని ఇంకా 4779 మంది ఈకేవైసీ చేయించుకోవాలసి ఉందని ఆయన వెల్లడించారు. ఇప్పటికైన మిగిలిన రైతులు ధరఖాస్తు చేసుకోకుంటే వచ్చే 12వ విడత డబ్బులు వారికి పడవని ఆయన పేర్కొన్నారు. మిగిలన రైతులందరూ వెంటనే ఈకేవైసీకి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకొని రైతుల జాబితాను వ్యవసాయా విస్తర్ణ అధికారుల ద్వారా ఆయా గ్రామాల సర్‌ప్రపంచులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క రైతు ఖచ్చితంగా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.



మీసేవ కేంద్రంలో ఈకేవైసీ గురించి రైతులకు వివరిస్తున్న వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్.

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## -తాండూరు రూరల్ సిఐ రాంబాబు

**పెద్దేముల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తాండూరు రూరల్ సిఐ రాంబాబు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల, యంపిటిసిల, యువజన సంఘాల, ఆయా పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ ఉత్స వాలను ఎల్లవేళలా శాంతియుతంగా జరుపుకుంటే మునుముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తామని అన్నారు. వినాయక మంటపాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరి అనుమతులు తీసుకుంటే వారికి భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన మంటపాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంటపాల నిర్వహకులు తప్పనిసరి భాధ్యతగా తీసుకొని పరిరక్షించుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజుల లో బెల్టు దుకాణాలను మూసివేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంటపాల వద్ద డిజేకు అనుమతులు లేవని, రెండు స్పీకర్లు పెట్టుకునేందుకు అనుమతులు ఇస్తామని అన్నారు. ప్రతిఒక్కరు పోలీసులకు సహకరించి వినాయక



మాట్లాడుతున్న సిఐ రాంబాబు

ఉత్స వాలను శాంతియుతంగా జరుపుకునేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ధారాసింగ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బలవంతురెడ్డి, పెద్దేముల్ సొసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్, యంపిటిసిలు వై.శ్రీనివాస్, శంకర్, సర్పంచ్‌లు చంద్రప్ప, జ్ఞానేశ్వర్, గోవర్ధన్, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లొంక నర్సిములు, వెంకటయ్య, ఆజంఖాన్, శిల్లి పాల్గొన్నారు.

# ఆకలి తీర్చే పరోక్ష దైవాలు రైతులు

## -రైతులతో మాట్లాడిన వీర్లపల్లి శంకర్



రైతు కావలి కృష్ణ ఫాంహౌస్‌లో జామ తోటను పరిశీలిస్తున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ ఆగస్టు27,ప్రభాతవార్త :**
లోకంలో ప్రజలు ఆకలి తీర్చే పరోక్ష దైవాలు రైతులని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నందిగామ మండలం చేగూరు వెళ్లిన ఆయన మార్గమధ్యలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ,రైతు బిడ్డ, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ,వ్యవసాయ పంట చెల్లను, పండ్ల తోటలను పరిశీలించి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టె రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రైతు రాజ్యమని చెబుతునే సిఎం కెసిఆర్ ధరణీ పేరుతో భూములను తారుమారు చేసి అమాయక రైతులను దగా చేసి వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరుతో ఒక చెత్తో ఇచ్చి మరో చెత్తో లాగేసుకుంటు పేదప్రజలను, రైతులను వంచిస్తున్నారని వాపోయారు. రైతును రాజును చేయాలనే లక్ష్యంతోనే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వరంగల్‌లో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌ను ప్రకటించారన్నారు. వీర్లపల్లి వెంట రైతు పసుల బుచ్చయ్య, కావలి అంజయ్య, కూతురు పాండు ,ఉన్నారు.

# వరంగల్ బహిరంగ సభకు తరలిన నాయకులు

**శంషాబాద్ ఆగస్టు27,ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్బంగా శనివారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శంషాబాద్ నుండి 150 వాహనాల్లో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో అమ్మపల్లి దేవాలయం సమీపంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి వాహనాలను నర్కుడ గ్రామంలో ఊరేగింపు నిర్వహించి వరంగల్ తరలివెళ్లారు. ఈ సందర్బంగా నాయకులు, కార్యకర్తలు హనుమాన్ విగ్రహం వద్ద భోజన ఏర్పాట్లు చేశారు. బండి సంజయ్ పాదయాత్రకు టిఆర్ఎస్ అడుగడుగున ఆటంకాలు కల్పిస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదని బుక్క వేణుగోపాల్, జిల్లా ఓబిసి సెల్ కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్, పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక దొడ్డి దారిన అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోస్టర్లు చింపివేయడం దాడులకు పాల్పడడం లాంటి చర్యలు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యబద్దంగా సహించరాని చర్యలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుడ సర్పంచ్ సునిగంటి సిద్దులు జూకల్ ఎంపిటిసి మండల బిజెవైఎం అధ్యక్షుడు బుక్క ప్రవీణ్ ,బిజెపి మండల ఉపాధ్యక్షుడు బూరుకుంట సంజీవ, బిజెవైఎం ఉపాధ్యక్షుడు కనక మామిడి కిట్టు మల్చలం, మోహన్ రావు, మల్లేష్ యాదవ్, తొంట అశోక్, బూరుకుంట గోపాల్ ,మండే కుమార్ యాదవ్, పర్వతం వినోద్, సంఘీగూడ, ధనరాజ్, విష్ణు, నాగేష్, భాస్కర్ ,తదితరులు వరంగల్ తరలివెళ్లారు.



ప్రజాసంగ్రామ ముగింపు సభకు తరలిన బిజెపి నాయకులు

### ఈటల రాజేందర్‌ను పరామర్శించిన రెడ్డి జేఏసీ నాయకులు



ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కలిసి పరామర్శించిన రెడ్డి జేఏసీ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 27. ప్రభాతవార్త :**
పిత్రు వియోగం పొందిన హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజి మంత్రి ఈటల రాజేందర్‌ను రెడ్డి జేఏసీ అధ్యక్షుడు రాంరెడ్డి పరామర్శించాదు. ఈటల రాజేందర్ హుజురాబాద్ ఎమ్మెల్యే అయినప్పుటికి ఆయన మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ పరిధిలో నివాసమున్న సంఘతి తెలిసిందే. కాగ ఆయన ఇంటికి వెళ్లిరెడ్డి జేఏసీ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పి రాంరెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జె రాజిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి సి నర్సింహరెడ్డి, ఎం ప్రభాకర్‌రెడ్డి, పి రవీందర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, చాడ రవీందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, వర్గల్ రంగారెడ్డి, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, గ్యాస్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హకీంపేట్‌లో రాజీవ్‌రహదారి పక్కన మురికికూపం

## -ఓ హోటల్ వారి నిర్వాహకం వల్లనే మురికి నిల్వలు
## -పర్యటించి పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



హకీంపేట్‌లోని ఆర్టీసి బస్టాప్ వద్ద మురికినీటి నిల్వ ఉండి మురికి ఏర్పడటంతో సందర్శించి పరిశీలించిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**
హకీంపేట్‌లోని రాజీవ్‌రహదారి పక్కన ఉన్న ఆర్టీసి బస్టాప్ పక్కన మురికినీరు నిల్వ ఏర్పడటంతో ఇబ్బందికరంగా మారింది. మురికి నీరు నిల్వ వల్ల బస్టాండ్ వద్ద ప్రయాణీకులు నిలబడలేని పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు పలువురు పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్‌లో తూంకుంట వైపునకు వచ్చె బస్టాప్ వద్ద మురికినీరు నిల్వ ఏర్పడి దుర్వాసన ఏర్పడి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ప్రజాప్రతినిధులు, అధికారులు కూడ పట్టించుకోవటం లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఓ హోటల్ వారి నిర్వాహకం వల్ల మురికినీరు నిల్వ ఏర్పడిందన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోవటం లేదని ప్రజాప్రతినిధులను, అధికారులను విమర్శించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించి మురికినీరు నిల్వలు తొలగించి మురికినీరు నిల్వ సమస్యను పరిష్కరించాలని అన్నారు. రాజీవ్‌రహదారిన సిఎం, మంత్రులు ఎక్కువగా ఈ రాజీవ్ రహదారిన రాకపోకలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మున్సిపల్ అధికారులకు పన్నుల వసూల్ తప్ప ప్రజా సమస్యలు, మురికి సమస్యలు పట్టవా అంటూ విమర్శించారు. వెంటనే మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి మురికినీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మున్సిపల్ ఓబిసి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.లక్ష్మినారాయణ, పార్టీ ఉపాధ్యక్షులు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ సెల్‌అధ్యక్షులు హరిగోపాల్, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు రవీందర్‌గౌడ్, నాయకులు బాల్‌రాజ్, జగన్, శశాంత్, రవీందర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

**- లింగారెడ్డిగూడ ఎంపీటీసీ భీశ్వ రామకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ భీశ్వ రామకృష్ణ

**కొందుర్గు, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
గ్రామంలో ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని లింగారెడ్డిగూడ ఎంపీటీసీ భీష్వ రామకృష్ణ కోరారు. శనివారం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుయలతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు వారి వారి అభిప్రాయాల్ని తెలియజేశారు. ఈ సందర్బంగా ఎంపీటీసీ భీశ్వరామకృష్ణ మాట్లాడుతూ... మన చిన్నారుల భవిష్యత్తు కోసం పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు పాఠశాల నుంచి సాయంత్రం ఇంటికి రాగానే వారిని కొద్దిసేపు కూర్చోబెట్టి చదివించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం వండే వారికి తన వంతు సహాయంగా తన వంతుగా అదరంగా 1000 రూపాయలు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులకు మంచి చదువు చెప్పడానికి పాఠశాలలో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని, చిన్నారుల భవిష్యత్తుకు మంచి పునాధి పడుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# ప్రజా సంగ్రామ ముగింపు సభకు తరలివెళ్లిన బిజెపి నాయకులు



ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు బయలుదేరి వెళ్లిన బీజేపీ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 27. ప్రభాతవార్త :**
ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు మేడ్చల్ బీజేపీ నాయకులు శనివారం భారిగా తరలివెళ్లారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వయించిన 3వ విడుత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా చలో హన్మకొండ పేరుతో నిర్వయించిన ముగింపు సభకు మేడ్చల్ నుండి నాయకులు తరలివెళ్లారు. అందులో ముఖ్యంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ నుండి అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్బంగాపలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగట్టడానికి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలనుతెలియజేయడానికి గానుతమ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో తెలంగాణలోని పలు జిల్లాలో పర్యటించారని అన్నారు. ఆయన యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని, దానిని జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి తమ నేతను అరెస్టు చేయించారని పేర్కొన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా, సభను ఆపాలని ప్రయత్నించినాన్యాయస్థానం తమ వైపే ఉందని అన్నారు. అధికార టీఆర్ఎస్ నాయకుల తాటాకుల చప్పుళ్లకు బీజేపి బయపడే సమస్యే లేదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ మాజి వైస్ చైర్మన్ కిషన్, నాయకులు అనిల్‌కుమార్, హన్మంత్, శ్రీధర్, విక్రమ్, అశోక్, అరుణ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్ తదితరులు బయలుదేరి వెళ్లారు.

### ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీబావం తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీబావం తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు27,ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కవితను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం కలిసి సంఘీబావం తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రమేయం ఉన్నదని ఆరోపిస్తూనందుకు బాధ్యత వహిస్తూ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆమె నివాస గృహంపై దాడి జరపడానికి ప్రయత్నించిన సంఘటన ఇటీవల జరిగింది. బిజెపి ఆమెపై అనవసర ఆరోపణలు చేస్తూ ప్రతిష్ట దిగజర్చానికి కుట్రలు పడుతున్నదని ఇలాంటి సంఘటనలకు బెదిరిపోవద్దని ఆమెను కలిసి సంఘీబావం తెలిపారు. నీతి నిజాయితీకి మారుపేరైన కవితక్క వెంబడి తమ అందరం ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## వాన కాలం పంటల సాగు వివరాలు నమోదు

**- మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్**



పంటన మోదును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్.

**షాద్‌నగర్, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :**
ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వాన కాలంలో వేసిన పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని ఫరూక్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల, సూర్యారావు గుడా, కమ్మదనం తదితర గ్రామాల్లో పంటలను వ్యవసాయ ఏఈఓలతో కలిసి మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామంలో పంటలు ఏ దశలో ఉన్నాయో వివరాలు సేకరించి ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు. పంటల నమోదు చేసిన ఏఈఓలకు పంటల నమోదుపై పలు సూచనలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సర్వే నెంబర్ వారిగా ప్రతి గుంటలో రైతులు వేసిన పంటలను ఈ నెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఏఈఓలను ఆదేశించారు. ప్రతి సర్వే నెంబర్ దగ్గర కు వెళ్లి పంటలను చూసిన తర్వాత మాత్రమే ఆన్‌లైన్లో పంటలు నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిజర్ల, కమ్మదనం వ్యవసాయ విస్తరణ అధికారులు రమణారావు, ప్రియాంక గోష్, రైతులు ఉన్నారు.

## గూడూరు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల సందర్శన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

**కొత్తూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల వారి ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన గూడూరులో క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో రైతులైన మల్లారెడ్డి, కుమార్‌ల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడం జరిగింది. వరిలో వెదజల్లే పద్ధతిని అవలంబించిన మల్లారెడ్డి పంట పిలక దశలో ఉంది. ఇందులో భాగంగా కలుపు నివారణకి బిస్పైరిబాక్ సోడియం మందును ఎకరానికి 100 ఎంఎల్ చొప్పున పిచికారి చేయవల్సిందిగా సూచించి కలుపు మందును ఇవ్వడం జరిగింది. తర్వాత ప్రత్తిలో అధిక సాంద్రత పద్దతిని అవలంభించగా ఆ పంటను కూడా సందర్శించి హిట్‌వీడ్ మాక్స్ మందును 450ఎంఎల్/ఎకర కలుపు నివారణకు సూచించి అందజేయడం జరిగింది. వరి వెదజల్లె పద్ధతి అవలంబించిన కుమార్ పొలంలో సందర్శించిపై పాటుగా యూరియా వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డా.సి.నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దత్తత గ్రామ కమిటీ సభ్యులు, సర్పంచ్ బ్యాగరి సత్యయ్య తదితరులు ఉన్నారు.

### గణేశ్ చతుర్థి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 27 (ప్రభాతవార్త):**
గణేశ్ చతుర్థి ఉత్స వాలను శాంతియుతంగా జరుపుకోవాలని పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి అన్నారు. చవితి ఉత్స వాలను పురస్కరించుకొని శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎ.రవి అధ్యక్షతన నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. పండగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్టాపనలో ఉత్స వ కమిటీ నిర్వాహకులు, సభ్యులు పాటించాల్సిన నియమాలపై వివరించారు. విగ్రహాల ప్రతిష్టాపన, మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో వినాయక ఉత్స వ కమిటీ సభ్యులు, కుల పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో ఖిల్లా మైసమ్మ బోనాలు

**తలకొండపల్లి ఆగస్టు27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శనివారం ఖిల్లా మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ అమ్మవారికి బోనం చేసి తీసుకెళ్లారు. స్థానిక మహిళలు ఖిల్లా మైసమ్మ తల్లికి పెద్ద ఎత్తున్న బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి అంబాజీ ,పాక్స్ వైస్ చైర్మన్ రవి కుమార్, మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, శ్రీరామ్, కో ఆప్షన్ సభ్యులు బుచ్చయ్య, నాయకులు ,వెంకట్ రెడ్డి, భాస్కర్ ,వి.రాజు, శ్రీకాంత్ యాదవ్, నగేష్, అంజి, సుధాకర్, రాఘవేందర్, చెన్నయ్య, శ్రీశైలం, శేఖర్, కృష్ణయ్య, అభిలాశ్ గౌడ్, శివ, సుల్తాన్, సాయి, కారోబార్ రవి, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

